# శివశివ అనమేలు తుమ్మెదా

| | |
|---|---|
| శివశివ అనమేలు | తుమ్మెదా |
| శివయంటేను వినమేలు | తుమ్మెదా |
| శివుని భక్తులాకి | తుమ్మెదా |
| శరణన్న మేలే | తుమ్మెదా |
| శ్రీకంఠుడను పువ్వు | తుమ్మెదా |
| మూడులోకమ్ములాయెను | తుమ్మెదా |
| సాకారమ్మైయ్యుండు | తుమ్మెదా |
| పర మేకాంతమునజూడ | తుమ్మెదా |
| శివశివయనవే | తుమ్మెదా |
| శివశివ అనమేలు | తుమ్మెదా |
| శివుడనగ వినమేలు | తుమ్మెదా |
| శివుని భక్తులాకి | తుమ్మెదా |

శరణన్నమేలే తుమ్మెదా
ముట్టీముట్టని పువ్వు తుమ్మెదా
ముట్టింది జగమెల్ల తుమ్మెదా
అది ముట్టిపాయాలేని తుమ్మెదా
యవ్వాన మందాన తుమ్మెదా
బహు పువ్వూల వాసన తుమ్మెదా
క్రొవ్వి నీవెరుగావె తుమ్మెదా
నీకు నెవ్వినేరములేదు తుమ్మెదా
ఆరురేకుల పువ్వు తుమ్మెదా
అవి మీరిన వాసన తుమ్మెదా
వేరుసేయక నీవు తుమ్మెదా
శిరు జేరి భజియించావె తుమ్మెదా
మేలు ఎరిగినీవు తుమ్మెదా
కేళి చరించావె తుమ్మెదా

| | |
|---|---|
| ఏడుగురు రాజులు | తుమ్మెదా |
| నీకు జూడబండ్లజోడు | తుమ్మెదా |
| ఆశగోసివేసి | తుమ్మెదా |
| మోసపోకుమంటి | తుమ్మెదా |
| రాశికెక్కుమంటి | తుమ్మెదా |
| అష్టదళము మీద | తుమ్మెదా |
| మెట్టి చెరించావె | తుమ్మెదా |
| కష్టము నెరుగావె | తుమ్మెదా |
| స్రష్టవై యుండానె | తుమ్మెదా |
| తొమ్మిది వాకిళ్ళు | తుమ్మెదా |
| నీవు నమ్మిచరించావు | తుమ్మెదా |
| ముమ్మూల కోణాల | తుమ్మెదా |
| నీవు నెమ్మాది నుండావె | తుమ్మెదా |
| పదిపదే నింటను | తుమ్మెదా |

వెండి పదునొకండు తావులను తుమ్మెదా
మెదలాక నిలిచినా తుమ్మెదా
నిన్ను కదిలించగలరటే తుమ్మెదా
ఎనసితోటా పువ్వు తుమ్మెదా
నీ వెనయమానలేక తుమ్మెదా
దాని చేజిక్కిన తుమ్మెదా
తోట వానిచేబడుదువు తుమ్మెదా
నింగి నేలవేయ తుమ్మెదా
గంగగౌరు లేనినాడు తుమ్మెదా
పొంగుచును నొరుబోడ తుమ్మెదా
వేయి భంగుల నటియించు తుమ్మెదా
వేయిరేకుల పువ్వు తుమ్మెదా
అది వెల్గును జగమెల్ల తుమ్మెదా
సద్గురు నడుగావె తుమ్మెదా

పువ్వుసద్యుజూపునీకు తుమ్మెదా
గురునకూ హరునకూ తుమ్మెదా
అంతరువు లేదేమి తుమ్మెదా
గురుపాదపద్మాలు తుమ్మెదా
నిన్ను దర్శించుమంటిని తుమ్మెదా
శివ శివ అనమేలు తుమ్మెదా
శివయంటేను వినమేలు తుమ్మెదా